క్లుప్తంగా

చెరువుపై హక్కు కల్పించాలి



ఆర్‌ఐ ఫెరోజ్‌కు వినతిపత్రం అందిస్తున్న కొత్యాన్‌పల్లి గ్రామస్తులు

రేగోడ్(మెదక్): మండలంలోని కొత్యాన్‌పల్లి చెరువుపై అందరికీ హక్కు కల్పించాలని కోరుతూ గ్రామస్తులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ ఫెరోజ్‌కు వినతిపత్రం అందజేశారు. చెరువులో ముదిరాజులకే కాకుండా గ్రామస్తులందరికీ హక్కు కల్పిస్తే ఉపాధి పొందుతారని తెలిపారు. అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ అల్తాఫ్ హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలంపాట

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో తైబజార్ నిర్వహణకు రెండోసారి శనివారం పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో 9 మంది ఔత్సాహికులు పాల్గొనగా రూ.3 లక్షల 36 వేలకు తైబజార్ వేలం ముగిసింది. ప్రభుత్వం 9 నెలలు తైబజార్ నిర్వహణకు రూ.3 లక్షల 74 వేలు నిర్ణయించిందని పంచాయతీ కార్యదర్శి రమాదేవి చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్న తక్కువ రావడం గురించి డీఎల్‌పీఓ యాదయ్యకు నివేదించామని, వారి ఆదేశాలతో నిర్ణయం తీసుకుంటామన్నారు.

డ్రాపౌట్ లేకుండా చూడండి

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాలు, తండాల్లో విద్యార్థులు డ్రాపౌట్ లేకుండా చూడాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలంలోని సలాబత్‌పూర్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి నాణ్యమైన విద్యబోధన చేయాలన్నారు. విద్యార్థులకు బడికి రాకపోతే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని హెచ్‌ఎంలు ఎశందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దున్నపోతుకు వినతిపత్రం



వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): విద్యారంగ సమస్యలను డీఈఓ పట్టించుకోవడంలేదని శనివారం ఏబీవీపీ కార్యకర్తలు పట్టణంలో దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారి వైఖరి విషయమై తాము పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ఎంతమాత్రం పట్టించుకోవడంలేదని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్ ఆరోపించారు. నగర సంయుక్త కార్యదర్శి ప్రణయ్, ఇతర ప్రతినిధులు భరత్, అరవింద్, ప్రసాద్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ల పరిశీలన

పెద్దశంకరంపేట(మెదక్): 108 సిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా 108 అంబులెన్స్ ప్రోగ్రాం అధికారులు మహేశ్, జనార్దన్ తెలిపారు. శనివారం శంకరంపేటలో అంబులెన్స్‌లను పరిశీలించారు. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించి ప్రజలను సమయానికి వైద్యం అందేలా చూడాలన్నారు. ఇందులో ఈటీఎం కుమార్, పైలట్‌లు భూమయ్య, రమేశ్ ఉన్నారు.

ప్రైవేటీకరణ వెంటనే ఆపాలి

మెదక్ కలెక్టరేట్: సింగరేణి ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని, సింగరేణికే బొగ్గు గనులను అప్పగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బసవరాజు, సభ్యులు అజయ్, చౌకత్, సత్యం, ఫరీద్ పాల్గొన్నారు.

అదుపుతప్పి కల్వర్ట్‌లో పడిన కారు



నిజాంపేట(మెదక్): అదుపు తప్పి కారు కల్వర్ట్‌లో పడిన ఘటన మండలంలోని నందిగామ గ్రామ శివారులో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో బాన్సువాడ నుంచి ఆంధ్రకు వెళ్తున్న కారు నందిగామ గ్రామ శివారులోని రాయిలాపూర్ గేట్ వద్ద అతి వేగంగా రావడంతో అదుపు తప్పి నేషనల్ హైవేకు ఆనుకొని ఉన్న కల్వర్ట్‌లోకి దూసుకుపోయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. నేషనల్ హైవే కోసం ఇరువైపులా తీసిన కల్వర్ట్‌లతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా యి.

పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

● నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, పక్కన చైర్మన్, వైస్ చైర్మన్

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని అధికారులు, కౌన్సిలర్లు పట్టణాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతన మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ.. కౌన్సిలర్లు రాజకీయాలు వదిలి సమష్టిగా పట్టణాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం నిధుల కేటాయింపుల్లో హెచ్చుతగ్గులు జరిగితే తక్కువ కేటాయించిన వార్డులకు మరోసారి కేటాయించేటప్పుడు ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు. చైర్మన్, కౌన్సిలర్లు ప్రజలకు ఇచ్చే హామీలను వార్డు ఆఫీసర్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. వార్డుల్లో పర్యటించేటప్పుడు కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. విధులపై జాగ్రత్తగా ఉండాలని నిర్లక్ష్యం చేయ్యోద్దని వార్డు ఆఫీసర్లకు చెప్పారు. కౌన్సిలర్లు ఏదైనా ప్రజల సమస్యను మీ దృష్టికి తెస్తే చైర్మన్‌తో చర్చించి దానిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎస్‌డీఎఫ్, టీయూఎఫ్ఐడీసీ నిధులు ఆగిపోయినందున నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసి, ఆమోదించారు. ప్రభుత్వం నుంచి ఆయా నిధులు రాగానే అన్ని వార్డులకు సమంగా కేటాయించాలని సునీతారెడ్డి మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లకు సూచించారు. కౌన్సిలర్ మురళీయాదవ్ మాట్లాడుతూ.. మున్సిపల్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, కమిషనర్ జైత్‌రాంనాయక్ తన సొంత కారులో ఒక నెలలో రూ.35వేల డీజీలు పోయించుకున్నాడని, అతనితో పాటు ఇతర సిబ్బంది తమ సొంత వాహనాలకు మున్సిపల్ ఖాతా ఉన్న పెట్రోలు బంకులో(మున్సిపల్ నిధులతో)డీజీలు, పెట్రోల్ పోసుకుంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో ఇతర ఖర్చులు సైతం అడ్డగోలుగా పెడుతున్నారని సభ్యులు ఆరోపించారు. కాగా తమ వార్డులకు నిధులు తక్కువ కేటాయించి కొన్ని వార్డులకు ఎక్కువ నిధులు కేటాయించడంలో అంతర్యమేమిటని కౌన్సిలర్లు మురళీయాదవ్, బుచ్చిష్‌యాదవ్, రాజేందర్, సురేశ్, యాదగిరి తదితరులు చైర్మన్‌తో వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యే కల్పించుకుని రాబోయే నిధుల్లో అన్ని వార్డులకు సమానంగా కేటాయించాలని, మరోసారి నిధుల కేటాయింపులలో తేడాలు రాకుండా చూడాలని చైర్మన్‌కు, అధికారులకు సూచించారు. వార్డు ఆఫీసర్లు తమ వార్డుల్లో పర్యటించినా.. తమకు సమాచారం ఉండడం లేదని కౌన్సిలర్లు ఆరోపించారు. వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్ రాంచందర్ మాట్లాడుతూ.. మరోసారి అందరం కూర్చుని అభివృద్ధి పనులపై చర్చించుకొని నిధులు కేటాయించే అంశంపై చర్చిద్దామని సభ్యులను కోరారు. సమావేశంలో చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు సునీత, లక్ష్మి, సరిత, రుక్కమ్మ, సిద్దిఖా, లత, మురళీయాదవ్, యాదగిరి, రాజేందర్, సురేష్, బుచ్చేష్ యాదవ్, కమిషనర్ జైత్‌రాం నాయక్, మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చరిత్రాత్మకం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



రైతు సహకార సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్ తదితరులు

చిన్నశంకరంపేట(మెదక్): రైతు రుణమాఫీ చరిత్రాత్మక నిర్ణయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన కార్యాలయం, గోదాం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించడంతో పాటు రైతు రుణమాఫీ చేస్తుందన్నారు. రైతుల అభిప్రాయం మేరకు రైతు భరోసా కూడా అందిస్తుందన్నారు. డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. డీసీసీబీ ద్వారా రైతుల అవసరాల కోసం రుణాలను తక్కువ వడ్డీకి అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. భగీరథ నీరు సక్రమంగా సరఫరా చేయాలని ఆదేశించారు. శాలిపేట పాఠశాలకు వెంటనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఎంఈఓకు సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పదవీ కాలం పూర్తికానున్న ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, వైస్ చైర్మన్ నగేష్, ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ రాధిక, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, డీసీసీబీ ఏజీఎం నర్సింహరావు, మేనేజర్ ప్రవీణారెడ్డి, ఏడీఏ విజయనిర్మల, మాజీ సర్పంచ్ శ్రీమాన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయండి

● ఎంపీడీఓ ఆనంద్



ఎంపీడీఓ ఆనంద్

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల వ్యాప్తంగా నిర్దేశించిన వనమహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. శనివారం ఆయన ఏపీఓ శ్యాంతో కలిసి మండల పరిధిలోని బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీల్లో మొక్కలు నాటేందులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సీజన్‌లో మండల వ్యాప్తంగా 80 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించామని, సమిష్టి కృషితో లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

● జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌రావు



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న డీఈవో రాధాకిషన్

హవేళిఘణాపూర్(మెదక్): క్రమశిక్షణతో విద్యనందించిన ఉపాధ్యాయుడు సిద్ధిరాములు సేవలు అభినందనీయమని మెదక్ డీఈవో రాధాకిషన్ అన్నారు. శనివారం మెదక్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సిద్ధిరాములు పదవి విరమణ సభలో ఆయన హాజరై మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి ద్వారా పేద విద్యార్థులకు సేవ చేసే భాగ్యం దక్కుతుందన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి, మండల నోడల్ అధికారి శంకర్, మాచవరం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం



కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్పీ

మెదక్ మున్సిపాలిటీ: ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని, చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయని ఎస్పీ డాక్టర్ బాలస్వామి అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన సివిల్ హెడ్ కానిస్టేబుల్ రవిని శనివారం ఘనంగా సన్మానించారు. సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా పదోన్నతి పొంది సివిల్ హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగ విరమణ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని జెడ్ చెరువు తండా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు సైబర్ నేరాలపై ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ మేరకు మండలానికి అంగన్‌వాడీ ఆయాలకు, టీచర్లు జెడ్ చెరువు తండాలో ప్రతీ నెల జరిగే సమావేశంలో ఎస్ఐ పాల్గొని వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, నాగరాజు, సాయి బాబా, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో పాము



పామును పట్టుకున్న సిబ్బంది

పెద్ద శంకరంపేట (మెదక్): పెద్దశంకరంపేట పంచాయతీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం పాము కలకలం రేపింది. పంచాయతీలోని ఈఓ కార్యాలయంలో మంచినీరు తాగడానికి సిబ్బందికి వెళ్తున్న క్రమంలో పెద్దపాము కనబడడంతో సిబ్బంది భయభ్రాంతులకు గురై బయటకు వచ్చారు. ఈ విషయాన్ని స్థానికులకు తెలియజేయగా పలువురు వెంటనే వచ్చి పామును చంపేయడంతో ఊపిరిపీల్చుకున్నారు. పాము దాదాపు మీటర్‌కు పైగా పొడవు ఉందని తెలిపారు.

ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

● తూప్రాన్ సీఐ రంగ కృష్ణ



రికార్డులు పరిశీలిస్తున్న సీఐ రంగ కృష్ణ

వెల్దుర్తి(తూప్రాన్): పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసి ఫిర్యాదుదారులకు రిసిప్ట్ ఇవ్వాలని తూప్రాన్ సీఐ రంగ కృష్ణ సూచించారు. వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను, పోలీస్ స్టేషన్‌లో పోలీసులు నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నవత, సిబ్బంది ఉన్నారు.

హోంగార్డ్ కుటుంబాన్ని ఆదుకుంటాం: సీఐ

అస్వస్థతకు గురై అనారోగ్యంతో మృతిచెందిన మహిళా హోంగార్డ్ లక్ష్మీనర్సమ్మ కుటుంబాన్ని శనివారం ఉదయం తూప్రాన్ సీఐ రంగకృష్ణ పరామర్శించారు. హోంగార్డ్ కుమారుడు, కూతురుకు ధైర్యం చెప్పారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, పోలీస్ శాఖ తరఫున ఆదుకునేలా తమవంతు కృషి చేస్తామన్నారు.

రోడ్డు కబ్జాపై గ్రామస్తుల ఆందోళన

శివ్వంపేట(నర్సాపూర్): తాత ముత్తాత కాలం నుంచి గుడితో పాటు వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారు. దీంతో గ్రామస్తులు ఆందోళన చేసిన సంఘటన మండల పరిధిలోని బిజిలీపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. దారికోసం దానం చేసిన భూమిని సైతం సర్వే చేసేందుకు సిబ్బంది రావడంతో గ్రామస్తులు అడ్డుకొని వాగ్వాదానికి దిగారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చచెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని దుర్గమ్మ ఆలయానికి వెళ్లేందుకు దాతలు రోడ్డుకోసం స్థలం వదిలిపెట్టారన్నారు. గుడితో పాటు పొలాలకు వెళ్లేందుకు ఈదారినే మేము ఉపయోగిస్తున్నామన్నారు. భూముల ధరలు పెరగడంతో పలువురు రియల్ వ్యాపారులు భూములను కొనుగోలు చేశామని గుడికి, పొలాలకు వెళ్లేందుకు దారిలేదని సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, షేక్ జహంగీర్, షేక్ చాంద్, ఖాజాపాషా, శ్రీరంగవరంకు చెందిన మాధవావరెడ్డి కలిసి పాత రికార్డులను కొనుగోలు చేసి, కబ్జాదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దారులకు సైతం కబ్జాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాసచారిని వివరణ కోరగా.. బిజిలీపూర్ గ్రామంలో తలెత్తిన దారిగొడవను పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు బ్రహ్మం, ముత్యాలు, ఆంజనేయులు, జయరాజ్, దిలీప్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గొల్ల భిక్షపతి, పెంటయ్య, శ్రీనివాస్, సత్తయ్యలు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

సమయపాలన తప్పనిసరి : లక్ష్మి



మాట్లాడుతున్న సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మి

కౌడిపల్లి(నర్సాపూర్): అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని పిల్లలకు ఆట పాటలతో విద్యబోధన చేయాలని ఐసీడీఎస్ రాయిలాపూర్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మి తెలిపారు. శనివారం సలాబత్‌పూర్‌లో సెక్టార్ సమావేశం నిర్వహించి, రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటిస్తూ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. వర్షాకాలం సందర్భంగా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కేంద్రానికి కొత్తగా వచ్చే పిల్లలకు ఆటవస్తువులు ఏర్పాటు చేసి వారిని ఆకట్టుకోవాలన్నారు. ప్రతీ నెల 5 లోపు పిల్లల బరువును చూడాలన్నారు. ఆన్‌లైన్‌లో ఏరోజు పని ఆరోజు నమోదు చేయాలన్నారు. వయసుకు తగ్గ బరువు లేని పిల్లలను గుర్తించి గృహసందర్శన చేసి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ప్రతీరోజు అంగన్‌వాడీ మెను ప్రకారం పిల్లలు, తల్లులకు భోజనం పెట్టాలని చెప్పారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. దీంతో పాటు కౌడిపల్లిలో అంగన్‌వాడీ టీచర్లతో సూపర్‌వైజర్ శశికళ సెక్టార్ సమావేశం నిర్వహించారు.

అక్రమంగా చెరువు నుంచి మట్టి తరలింపు

● అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు



ఆర్‌ఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రామాయంపేట(మెదక్): రైతుల పేరుతో మల్లెచెరువునుంచి కొంతమంది అక్రమంగా మట్టి తరలిస్తుండగా, కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. మల్లెచెరువునుంచి మట్టిని తరలిస్తూ పంటచేలలో కాకుండా వెంచర్‌లో పోస్తున్నారని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వెంకటి ఆరోపించారు. ఆయన మట్టి తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌ఐ రాజుకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు స్వామి, శివశంకర్, వినయ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

● డీపీఓ యాదయ్య



చందంపేటలో పర్యటిస్తున్న డీపీఓ యాదయ్య

చిన్నశంకరంపేట(మెదక్): గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డీపీఓ యాదయ్య అన్నారు. శనివారం మండలంలోని చందంపేట గ్రామంలో పర్యటించిన ఆయన పరిసరాల పరిశుభ్రతను, నీటిసరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతపై అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలోనూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శి పద్మకు సూచించారు.

డీపీఓకు సన్మానం

చేగుంట(తూప్రాన్): జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యను శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ సన్మానించారు. మెదక్ నుంచి తూప్రాన్ వెళ్తున్న డీపీఓ చేగుంట ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చారు. కార్యాలయంలో ఉన్న ఎంపీపీ డీపీఓను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈసందర్భంగా మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్నారెడ్డి, సిబ్బంది విజయ్‌కుమార్, శ్రీశైలం, లింగం, శ్రీను, నాయకులు రాజాగౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **చాకరిమెట్లలో భక్తుల పూజలు**

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సత్యనారాయణస్వామి మండపంలో సామూహిక వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ తదితరులు ఉన్నారు.

◆ **అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం**

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పాంబండ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శివ్వంపేట జెడ్పీటీసీ, జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు పబ్బ మహేశ్‌గుప్తా శనివారం విరాళం అందజేశారు. దాతల సహాయంతో గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు నిర్వాహకులు ముందుకు వచ్చారు. అందులో భాగంగా జెడ్పీటీసీ శనివారం రూ.25 వేల నగదుని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, యాదగిరి, కృష్ణ, సత్తయ్య ఉన్నారు.

◆ **ఇసుక ట్రాక్టర్ సీజ్.. కేసు నమోదు**

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఎం.జలాల్‌పూర్ శివారులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ నవత పేర్కొన్నారు. ఘటనపై ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు యజమానిపై కేసు నమోదు చేశామన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తరలించడం చట్టరీత్యా నేరమని, ఇందుకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదన్నారు.

◆ **శాలిపేట రోడ్డు పనుల పరిశీలన**

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి నుంచి శాలిపేటకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు రైతులు సహకరించాలని జెడ్పీటీసీ కృష్ణారెడ్డి కోరారు. శనివారం నార్సింగిలో చేపట్టిన శాలిపేట రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబు, తాజామాజీ వార్డు సభ్యులు జోగు జీవన్, గణేశ్, రాజు, రైతులు ఉన్నారు.

◆ **అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు**

మనోహరాబాద్(తూప్రాన్): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్నారని గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన మండలంలోని జీడిపల్లిలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిపల్లిలోని ఓ పరిశ్రమకు అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న వాహనాలను అడ్డుకొని రెవెన్యు అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలానికి వచ్చి అడ్డుకోగా టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని చాకచక్యంగా అక్కడి నుంచి తప్పించుకొని వాహనాన్ని తరలించినట్లు సిబ్బంది చెప్పారు. రెవెన్యూ అధికారులు కావాలనే వదిలేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తహసీలార్ వివరణ కోరగా.. అక్రమ మట్టి రవాణా చేసిన వారు ఎవరైనా సరే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

◆ **ప్రజలు కలిసిమెలిసి ఉండాలి**

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని ప్రజలంతా కలిసిమెలి ఉండాలని ఏఎస్ఐ తుక్కయ్య తెలిపారు. శనివారం మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో తహసీల్దార్ కృష్ణ ఆదేశాలతో మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో ఆర్ఐ సాయి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సత్యం, నాయకులు నారాయణ, శ్రీనివాస్, రమేశ్, గ్రామస్తులు ఉన్నారు.

◆ **పరామర్శ**

రామాయంపేట(మెదక్): మండలంలోని లక్ష్మాపూర్‌కు చెందిన రాగుల అశోక్ ఇటీవల హత్యకు గురైయ్యాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ వసతి కల్పించడానికి కృషి చేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతరావు, ఎంపీటీసీ నాగులు, రామాయంపేట పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, పార్టీ ఎస్టీ విభాగం మండల ప్రతినిధి తార్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

◆ **వీరహనుమాన్ ఆలయంలో భజనలు**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని బాల వీరహనుమాన్ ఆలయంలో శనివారం ఆలయ అర్చకుడు మెట్టురాములుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ భజన మండలి ఆధ్వర్యంలో భక్తులు భజనలు చేశారు.

◆ **నివాళి**

నర్సాపూర్: దివంగత మాజీ మంత్రి డి.శ్రీనివాస్‌కు మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ నివాళులర్పించారు. డీఎస్ పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని ఆంజనేయులుగౌడ్ చెప్పారు.